## సోన్ గోదావరి నదికి పోటెత్తిన భక్తులు





సోన్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )

సోన్ మండల కేంద్రలోని సోమవారం రోజున పవిత్రమైన గోదావరి నది పుష్కర ఘాటు వద్ద భక్తులు గోదావరి నది తీరాన స్నానం ఆచరించి గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా అనంతరం అక్కడనే గోదావరి నది తీరాన వంటశాలలో వంట చేసుకొని పస్తున్నా ఉన్న భక్తులు భుజించి అక్కడ నుంచి బయలుదేరారు.




మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 12




# అక్టోబర్‌లోనే స్థానిక సంస్థలు

## స్థానిక ఎన్నికల కోసం మూడు రోజుల్లో రిజర్వేషన్లు

## డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ప్ర కారం బీసీలకు 42% కోటా ఎస్సీలకు 15% , ఎస్టీలకు 10%

## జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం

## మహిళా రిజర్వేషన్ల కోసం లక్కీ డ్రా..

## త్వరలోనే బీసీ రిజర్వేషన్‌లపై జీవో

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22,( ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఖ రారు చేయాలని జిల్లా కలెక్టర్ల ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిం చింది. ఈ ప్రక్రియను రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయా లని సూచించింది. బీసీ డెడి కే టెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం బీసీలకు 42 శాతం రి జర్వేషన్లు కేటాయించాలని స్ప ష్టం చేసింది. ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 10 శాతం రిజ ర్వేషన్ల చొప్పున ఖరారు చే యాలని తెలిపింది. వార్డులకు గ్రామం యూనిట్ గాఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్ గా,బిజెడ్పీటీసికి జి ల్లా యూనిట్ గా రిజర్వేషన్లు ఫైనల్ చేయనున్నారు. ఈ మే రకు సీఎస్ రామకృష్ణారావు ఆదివారం జిల్లా కలెక్టర్ల తో వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా స్ప ష్టం చేశారు. వారంలోనే బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్ర భుత్వం జీవో ఇస్తుందని, ఆలో పు రిజర్వేషన్లు పూర్తి చేసి పబ్లిష్ చేసేందుకు రెడీగా ఉం డాలని సీఎస్ సూచించినట్లు తెలిసింది. ఈ నెల 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించా లని హైకోర్టు గడువు విధించిం ది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్ర భుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను చేపడుతున్నది. గడువులోగా ఎలాగో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో స్థానిక ఎన్నికలకు సంబంధించి రిజ ర్వేషన్లు ఖరారు చేస్తున్నామ ని, అక్టోబర్లో ఎన్నికలు పూర్తి చే స్తామని, ఇదే క్రమంలో కొంత గ డువు ఇవ్వాలని కోరుతూ హై కోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ వేయనున్నట్లు తెలిసింది. స్థా నిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సం బంధించిన నివేదికను ప్రభు త్వానికి ఇప్పటికే బీసీ డెడికే టెడ్ కమిషన్ ఇచ్చింది. దానిని ప్రభుత్వం జిల్లాలకు పంపించిం ది. ఈ ప్రకారమే కలెక్టర్లు రిజ ర్వేషన్లు ఫైనల్ చేయనున్నా రు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స ర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల కు రిజర్వేషన్ లు ఫైనల్ చేస్తా రు. మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు కేటాయించాల్సి ఉన్నందున విమెన్ రిజర్వేషన్ కోసం లక్కీ డ్రా పద్ధతిని ఎం చుకోవాలని కలెక్టర్లకు ప్రభు త్వం స్పష్టం చేసింది. రెండు, మూడు రోజుల్లోగా రిజర్వేష న్లు రెడీ చేసి పెట్టుకోవాలని, ఆ తర్వాత ప్రభుత్వం నుంచి వ చ్చే ఆదేశాలకు తగ్గట్టు రాజకీ య పార్టీలతో సమావేశాలు ని ర్వహించి వాటిని పబ్లిష్ చే యాల్సి ఉంటుందని సూచిం చింది. ఇప్పటికే డెడికేటెడ్ కమి షన్ నివేదికలో ఎక్కడ, ఏ రిజ ర్వేషన్ అనేది క్లియర్ గా ఉ న్నందున వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపింది.

### ప్రత్యేక జీవోతో ముందుకు

బిస్థానిక ఎన్నికల్లో బీసీ రిజ ర్వేషన్లను 42 % పెంచుతూ చేసిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రప తి దగ్గర ఉంది. రిజర్వేషన్ల పరి మితి 50% ఎత్తి వేస్తూ పంచా యతీరాజ్ చట్ట సవరణ చేసి అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించి పంపిన బిల్లు కూడా గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉంది. పెం డింగ్ బిల్లుల పై రాష్ట్రపతి, గ వర్నర్ ఆమోదం అంశంపై తీ ర్పును సుప్రీంకోర్టు రిజర్వులో పెట్టింది. దీంతో బీసీలకు 42 % రిజర్వేష న్లు కల్పించాలంటే ప్రత్యేకంగా జీవో ఇవ్వాల్సిన ప రిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యం లోనే గతంలో ఎస్టీలకు జీవో నోటిఫికేషన్ లో రిజర్వేషన్లు పెంచినట్లుగా బీసీ లకు పెంచు తూ 42% రిజర్వేషన్లు ఇవ్వాల ని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇందుకు సం బంధించి బీసీ, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లు కో ఆర్డినేట్ చేసుకోవాలని ఇప్పటికే సీఎం రేవంత్ ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ జీవో నోటిఫికేషన్ ఇస్తే.. దాన్ని అడాప్ట్ చేసుకుం టూ పంచాయతీరాజ్ శాఖ మ రొక ఉత్తర్వు ఇవ్వనున్నట్లు తెలిసింది.

## సింగరేణి కార్మికులకు లాభాల వాటా 34 శాతం..
## సగటున ఒక్కొక్క కార్మికుడికి 1.95 లక్షల బోనస్

గత ఏడాదితో పోల్చితే ఒక్కో కార్మికుడికి 8,289 అధికంగా లభించనున్న బోనస్

కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5,500.. మొత్తం 819 కోట్ల రూపాయలు కేటాయింపు

సింగరేణి నికర లాభాలు 6,394 కోట్లు, లాభాల్లో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్ల కేటాయింపు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు




మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లు సింగరేణి నికర లాభాలను ప్రకటిస్తూ లాభాల వాటాను వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో 6,394 కోట్ల నికర లాభాలను సాధించగా, దీనిలో సింగరేణి సంస్థ చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం 4,304 కోట్లను కేటాయించడం జరిగిందని, మిగిలిన 2,360 కోట్ల నికర లాభాల్లో 34 శాతం అనగా 819 కోట్ల ను లాభాల వాటా బోనస్‌గా - మిగతా2లో

## అదిలాబాద్ జిల్లా
## స్వస్థ నారి స్వసక్త పరివార అభియాన్

### 23 నుంచి ప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు

### ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)



అదిలాబాద్ జిల్లాలో నేడు 23 న ఎస్ ఎన్ ఎస్ పిఏ కార్యక్ర మంలో భాగంగా ప్రజల కోసం ప్రత్యేక నిపుణుల వైద్య శిబిరా లునిర్వహించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సో మవారం తెలిపారు. ఈ కార్య క్రమాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ ఆద్వర్యంలో నిర్వహించడం జ రుగుతుందన్నారు. ప్రజలు ఆయా మండలాల్లో నిర్వహిస్తు న్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.

నిపుణుల సేవలు అందుబా టులో ఉన్న కేంద్రాలు యుపిఎచ్ సి శాంతినగర్ కంటి నిపుణులు, పిహెచ్ సి గుడిహ త్నూర్ %-% చెవి, ముక్కు, గొంతు (ఈ ఎన్ టి) నిపుణులు,

పిహెచ్ సి ఇచ్చోడ లో – స్త్రీ రోగ నిపుణులు, జనరల్ ఫి జీ షియన్, ఈఎన్ టి, పీహెచ్ సి సోనాలలో – దంత వైద్య నిపుణులు, పిహెచ్ సి నేరడిగొండలో – చర్మ వ్యాధి నిపుణులు , చిన్నపిల్లల వైద్య నిపుణులు, పి హెచ్ సి ఝరీ లో – జనరల్ ఫిజీషియన్, పిహెచ్ సి సయ్యద్‌పూర్ లో స్త్రీ వైద్య నిపుణురాలు,

పి హెచ్ సి గాదిగూడ లో జనర ల్ సర్జన్, కంటి నిపుణులు,

పి హెచ్ సి అంకోలి లో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, చర్మ వ్యాధులు, ఈఎన్ టి లు అం దుబాటులో ఉంటారని వివ రించారు. స్త్రీల ఆరోగ్య సమ స్యలు, చిన్నపిల్లల సమస్యలు, కంటి, చర్మ, పళ్ల సమస్యలు, చెవి- ముక్కు-గొంతు వ్యాధు లు, నడుము, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబి రాలను తప్పక ఉపయో గిం చుకోవాలని కోరారు.

# జాతీయ రహదారుల నిర్మాణాలకి భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి






**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**

జాతీయ రహదారుల నిర్మాణా నికి భూమి సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించా రు. జాతీయ రహదారులు నే షనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇం డియా యొక్క పెండింగ్ ప్రాజె క్ట్‌ల పై తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమ వారం అన్ని జిల్లా కలెక్టర్ల తో నిర్వ హించిన వీడియో కాన్ఫరె న్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జి ల్లా అటవీ శాఖ అధికారితో క లిసి కలెక్టరేట్ వీడియో కా న్ఫరెన్స్ హాలు నుండి పాల్గొ న్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖ రులోపు పూర్తి చేయాలనిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అ ధికారులను ఆదేశించారు. జా తీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవస రమై న స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా. బి ఆర్. అంబేద్కర్ స చివాల యం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టంచేశారు. కోర్టు కేసులు ఉన్న భూము ల కు సంబంధించిన పూర్తి వివరా లను వెంటనే ప్ర భుత్వానికి పంపాలని కలెక్టర్ల ను ఆదేశిం చారు. రహదారి నిర్మాణ పను లలో జాప్యం జరుగకుండా అత్యంత ప్రాధాన్యంగా పరిగ ణించాలని, భూ సేకరణలో ఎ లాంటి ఆలస్యం జరుగ కూడ దని, జిల్లాల వారీగా సమీక్ష చే పట్టి పురోగతిని పరిశీలిస్తానని జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌక ర్యాల మెరుగుదలకు కీలకమ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నార్నూర్,సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

గాదిగూడ మండల కేంద్రంలోనీ న్యూ ఆర్యభట్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి... విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. బతుకమ్మ సంబరాలు అనగానే గుర్తుకు వచ్చేది గౌరమ్మ పూజ అలాంటి గౌరమ్మకి పూజా చేసి విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాటలశాల ప్రిన్సిపాల్ ఈ.మెర్సీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రధానంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది అని, బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. బతుకమ్మ పండుగకి ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుండి కన్నవారింటికి చేరుకొని పువ్వుల పండుగ జరుపుకుంటారు. తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతారు అన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటలశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే



**బోథ్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

మధ్యప్రదేశ్ నుంచి నేపాల్ కి 150 మంది ప్రయాణికులతో వెళ్తున్న వాహనం బోథ్ మండలంలోని సాకేర గ్రామం వద్ద బోల్తా అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే స్పందించి అంబులెన్స్ ను పిలిపించి దగ్గరుండి క్షతగాత్రులను ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే ఈ విషయమై ఆసుపత్రి డాక్టర్లకు చారవాణిలో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించినట్టు తెలిపారు.

## గంగమ్మ ఒడికి గౌరమ్మ

**బతుకమ్మలను అందంగా పేర్చి బైలెల్లిన మహిళలు**
**ఒకచోట చేర్చి ఆడుతూ పాడుతూ సంబురం**
**అనంతరం చెరువులో నిమజ్జనం**





**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 22 సెప్టెంబర్**

బజార్హత్నూర్ మండల కేంద్రంలో. చందమామ... ఒక్క జాములాయే చందమామ అంటూ ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు బతుకమ్మ ను తీరుక్క పువ్వులు సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు.బతుకమ్మ సంబరాలు అనగానే గుర్తుకు వచ్చింది గౌరమ్మ పూజ అలాంటి గౌరమ్మకీ పూజలు చేసి మహిళలు పిల్లల నృత్యాలు అందరిని ఆకర్షించాయి. బతుకమ్మ పండగ ప్రధానంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది. బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భద్రపద మాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మఅని. చివరి రోజు బతుకమ్మను సద్దులబతుకమ్మ అని అంటారు. బతుకమ్మ పండగకి ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుండి కన్నవారింటికి చేరుకొని పువ్వుల పండుగ జరుపుకోవడానికి తయారవుతారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుతారు ఆ తర్వాత దగ్గరలో ఉన్న (కడెం) వాగులో బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి చేరుస్తూ చల్లని దీవెనలు ఇవ్వమ్మా అంటూ నిమజ్జనంచేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## అర్జీదారుల నుండి వచ్చిన దర ఖాస్తులను పరిష్కరించాలి

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వచ్చిన దరఖా స్తులను త్వరితగతిన పరిష్క రించాలని సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సో మవారం ప్రాజెక్టు అధికారి చాం బర్ లో ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వివిధ సమస్యల పై ప్రజలు నుండి వచ్చిన అర్జీ లను స్వీకరించారు. తలమ డుగు మండలం కాపర్దేవి గ్రా మానికి చెందిన చిత్రకళ తనకు కిరాణా దుకాణం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఇచ్చోడ మండలం ఇచ్చోడ గ్రామానికి చెందిన కరణ్ కుమా ర్ తనకు ట్రైకర్ లోన్ మంజూ రు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మం డలం పాట్నాపూర్ గ్రామానికి చెందిన ఉత్తమ్ తనకు వాటర్ ప్లాంట్ ఇపించాలని కోరుతూ దరఖాస్తు అంద జేశారు. కేరె మెరి మండలం మెట్ట పిరి గ్రా మానికి చెందిన యాశోద తన కు ఐ సి టి ఉపాధ్యాయ ఉద్యో గం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ప్రజలు పింఛ న్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరో సా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబం ధిత అధికారుల సంబంధిత శా ఖల సమన్వయంతో పరిష్క రించే దిశగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం



**బోథ్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో దుర్గామాతను ప్రతిష్టించడం జరిగింది. గ్రామంలో తొమ్మిది రోజులు నిత్యాన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది అని అలాగే గత 9 సంవత్సరాల ఇది కోనసాగుతుంది అని నిర్వాహకులు తెలియజేశారు. అలాగే ఎలాంటి ప్లాస్టిక్ లేకుండా అన్నదాన కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం జరుగుతుంది. మొదటిరోజు కనుగుట్ట గ్రామంలోని మునిగెల పరివారం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాంతం భక్తిశ్రద్ధలతో సాయంత్రం మహిళలు మంగళ హారతులతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి


**ప్రతి ఒక సమస్య పట్ల బాధ్య తాయుతంగా వ్యవహరించా లి**
**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు ల స్వీకరరణ**
**43 ఫిర్యాదులు స్వీకరణ**
**వెంటనే పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు ల రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా న లుమూలల నుండి ప్రజలు జిల్లా ఎస్పీ ని నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించు కున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆ దేశాలిచ్చి బాధితుల సమస్య ల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలిం చి శాశ్వతంగా పరిష్కారం చూ పాలని ఆదేశాలు ఇచ్చారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 43 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకు న్నారు. సమస్యలను విన్నవిం చుకున్న వారిలో భూ సమస్య లు, ఫోర్జరీ సమస్యలు, అన్నద మ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసుల కు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కి ప్ర జలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జి ల్లా ఎస్పీ కి సమాచారం అం దించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువ ర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వా రా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం కానీ ఫిర్యాదులను కానీ తెలి యజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరా జు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సి బ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిచెల్మ శ్రీ.మల్లిఖార్జున స్వా మి ఆలయంలో ప్రత్యేక పూజ లు చేసిన బోథ్ ఎమ్మెల్యే



**ఇచ్చోడ, సెప్టెంబర్ 22,( ప్రజా జ్యోతి)**



ఇచ్చోడ మండలంలోని పురా తనమైన శ్రీసిరిచెల్మ శివాల యంలో సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. దేవి నవరా త్రుల సందర్భంగా నాటు పడ వ మీద ఆలయం లో కి వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ నియోజకవర్గ ప్రజలకు దేవి న వరాత్రుల శుభాకాంక్షలు తెలిపి ప్రజలు అందరూ సుఖ శాంతు లతో ఉండి పాడిపంటలు స మృద్ధిగా పండి రైతులకు మం చి దిగుబడి రావాలని కోరుకు న్నాను అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు జగన్ సింగ్**

**అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దళిత్**




ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు 26 వేలరూపా యలు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కుక్, స్కావెంజర్, అటెండర్, డే అం డ్ నైట్ వాచ్మెన్, స్లీపర్ పోస్టు లను పెంచి భర్తీ చేయాలని, సి బ్బందికి పని భారం తగ్గించాల ని, కుక్, స్కావెంజర్, స్లీపర్, వాచ్మెన్ పోస్టులకు పదవ తర గతి విద్యార్హత నిబంధనలను తొలగించాలని, ప్రభుత్వ ఇ న్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్ర భుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వా లని తదితర డిమాండ్ల పై సో మవారం హైదరాబాద్ స్టేట్ ప్రా జెక్ట్ డైరెక్టర్ (ఎస్ పి డి ) కా ర్యాలయం ముందు ధర్నా కా ర్యక్రమానికి వెళుతున్న కేజీబీ వీ నాన్ టీచింగ్ ఉద్యోగస్తుల ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారందరినీ వెం టనే విడుదల చేయాలని డి మాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెజిబివి నా టించి వర్కర్లను అరెస్టు చే య డాన్ని వారు తీవ్రంగా విఖండిం చారు. డిమాండ్ల పై ఎస్ పి డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేయడా నికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీ సులతో అరెస్టులు చేయించ డం తీవ్రంగా ఖండించా రు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, సమస్యలను పరి ష్కరించకుండా అరెస్టులు చే యించడం అ న్యాయం అని మండిపడ్డారు. ఈ అరెస్టులను ప్రజలు ప్రజా స్వామికవాదులు మేధావులు ఖండించాలని విజ్ఞప్తి చే చేశారు.

## సోన్ మండల లో భారీ వర్షం



సోన్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )

సోన్ మండల కేంద్రంలో సోమవారం రోజున మధ్యాహ్నం నుండి ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మారుతున్న వాతావరణంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తరచుగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ ఏడాది పంటలు చేతికి రాకపోవచ్చునని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులు వరుణ దేవుని కరుణ కోసం ప్రార్థిస్తున్నారు.

## స్వర్ణ ప్రాజెక్టుకు పొద్దుటూరి నర్సరెడ్డి పేరు పెట్టాలి




సారంగాపూర్, సెప్టెంబర్, (ప్రజాజోతి)

మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు పొద్దుటూరి నర్సారెడ్డి 95వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడారు..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పనిచేసి భూ చట్టం అమలు చేసి తన స్వంత భూమిని పేదలకు పంపిన మహనీయుడు స్వర్ణ ప్రాజెక్ట్ నిర్మాత అని ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్రప్రభుత్వం స్వర్ణ ప్రాజెక్టు క్రీ .శే"పి.నర్సారెడ్డి పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిర నారాయణ రెడ్డి, అడెల్లి పోచమ్మ దేవస్థాన చైర్మన్ సింగం భోజ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్ మహమ్మద్, మాజీ అడెల్లి చైర్మన్ ఉట్ల రాజేశ్వర్, స్వర్ణ ప్రాజెక్టు మాజీ చైర్మన్ ఓలత్రి నారాయణ రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి, కె.నారాయణ రెడ్డి, నర్సారెడ్డి, జగదీష్, జ్ఞానేశ్వర్, సలీమ్, దాసరి లక్ష్మణ్,చిన్నయ్య,పోతన్న దాసరి రమేష్, లక్ష్మణ్ రావు పటేల్, నారాయణ రెడ్డి, సురేందర్, రమణ, కేకే రావు, మార్కెట్ డైరెక్టర్లు ,నర్సారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌట్ల బి గ్రామస్తులు

సారంగాపూర్, సెప్టెంబర్ 20,(ప్రజాజోతి)



నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నయి. ఈ క్రమంలో సారంగాపూర్ మండల కౌట్ల బి గ్రామస్తులు ఆయనను సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సాదు రాంరెడ్డి, తీగల మోహన్, ఐరా రాజారెడ్డి, ఇప్ప శ్రీకాంత్, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డిలు నిర్మల్‌లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పూలగుచ్ఛం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకుంటున్నాం. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలి అని అభిలాషించారు.

## కేజీబీవీ వర్కర్స్ లను అర్ధరాత్రి అక్రమ అరెస్ట్




లక్ష్మన్ చందా, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్,అసోసియేషన్ కార్మికుల డిమాండ్ల సాధనకు ఇచ్చిన సెప్టెంబర్ 22 చలో ఎస్. పి. డి కార్యాలయం పిలుపును భగ్నం చేసేందుకు చేసిన అక్రమ అరెస్టులను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నది. కనీస వేతనాలను రూ' 26 వేల చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా పోస్టులను భర్తీ చేయాలని స్వీపర్, స్కావెంజర్,వాచ్మెన్ పోస్టులను పదవ తరగతి విద్యార్హత నిబంధన తొలగించాలని ఇన్సూరెన్స్ కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇవ్వాలని తదితర డిమాండ్లపై శాంతియుతంగా జరప తలపెట్టిన కార్యక్రమాన్ని భగ్నం చేయ పూనుకోవడం విచారకరమైనది. అధికారానికి రాకముందు ఆక్యుపై ఇందిరా పార్కు ఆందోళనలో భాగస్వామ్యమైన కాంగ్రెస్ ఏడవ డిమాండ్ గా ప్రజాస్వామ్యాన్ని హామీనిచ్చిన కాంగ్రెస్ అధికారానికి వచ్చాక ఇలా ప్రజాస్వామికంగా కార్మిక గొంతులు నొక్కాలని చూడటం అత్యంత హేయమైన చర్య ఎస్. పి.డి కార్యాలయం దగ్గర నిరసన తెలిపేందుకు అనుమతినిచ్చిన వారు అక్రమ అరెస్టులు పూనుకోవడం బాధాకరం తమ సమస్యల గురించి అధికారులకు చెప్పుకునేందుకు లక్ష్మణ్ చందా మండలం నుండి బయలుదేరిన కేజీబీవీ వర్కర్స్ లను అరెస్టు చేశారు. టియుసిఐ రాష్ట్ర నాయకులు ఎస్.గంగన్న ను అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.గంగన్న తో పాటు పలువురు మహిళాలను అరెస్టు చేశారు. వీరిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తున్నది. ప్రజాస్వామ్యం యుతంగా నిర్వహించుకునే కార్యక్రమాలను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పునరావృతంకాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## సోన్, ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు



సోన్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )

సోన్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో ముఖ్యంగా సోన్,వెల్మల్ బొప్పారం, మాదాపూర్, గంజాల్, పాక్ పట్ల పలు గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అమ్మవారిని పూజించారు. సోమవారం రోజున అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అపన్న హస్తం కోసం అనారోగ్యం పాలైన అడ్వకేట్ నరేంద్రనాథ్ వినతి



ఖానాపూర్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన జి నరేంద్రనాథ్ అడ్వకేట్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు జీఎన్ఎన్ న్యూస్ ఛానల్ తొ పలు పట్టణ వార్తలతో పాటు సామాజిక సేవ చేసిన నరేంద్రనాత్ తీవ్ర అనారోగ్యా పాలవడం పట్టణవాసులను బాధకు గురి చేసింది అయితే డాక్టర్ల సలహా మేరకు నియమితంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చికిత్స చేసుకోవలసి ఉండగా ఆర్థి కంగా సతమతమవుతున్నట్లు తెలిసింది ఈ మేరకు ఇప్పటికే ఆయా శ్రేయోభిలాషులు మిత్రులు ఆర్థిక సహాయం అందించిన అధిక ఖర్చు వల్ల భారం మోయలేక ఇబ్బందులకు గురి అవుతున్న నరేంద్రనాథ్ ఆదుకోవాల్సిందిగా కోరుతున్నారు అపన్నా స్తం అందించి అనారోగ్యంతో ఉన్న నరేంద్రనాథ్కు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని సహాయం అందించే వ్యక్తులు జీ నరేంద్రనాథ్ 9032397 629 ఫోన్పేయ్ ఇతర ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు

## ప్రజల అర్జీలు సత్వరమే పరి ష్కరించాలి

**ప్రజావాణి లో 82 దరఖాస్తులు**

**అదనపు కలెక్టర్ శ్యామలా దేవి**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)

ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లను పరిశీలించి తక్షణమే పరి ష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో ఏ ర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారులు వా రి సమస్యల పరిష్కారానికి అ దనపు కలెక్టర్ శ్యామలాదేవి కి అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా వివిధ శా ఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణ మే పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా 82 ద రఖాస్తులు వచ్చాయని తెలిపా రు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖ ల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## పెన్ గంగా భవన్‌లో అదనపు కలెక్టర్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)





ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయం జిల్లా కేంద్రంలోని పెన్ గంగా భవన్ కు మార్చారు. ఇంతకాలం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఈ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కలెక్టరేట్ లో ని ఏ బ్లాక్ కుప్ప కూలింది. దీంతో అప్పటి నుంచి భయం భయం గా సిబ్బంది విధులు నిర్వహి స్తున్నారు. అయితే నూతన కలెక్టరేట్ భవనం పూర్తి అయ్యే వరకు మరికొంత కాలం ఇందు లోనే కొనసాగించాలని నిర్ణ యించన అధికారులు ముం దుగా ఈ శిథిలావస్థకు చేరిన భవనం ను నిపుణులతో పరి శీలించారు. ఈ భవనం పూర్తి గా శిథి లావస్థకు చేరుకుందని, ఈ భవనం ను పూర్తిగా తొల గించాలని, తక్షణమే ఇందులో ఉన్న కార్యాలయాలను ఇతర చోటికి తరలించాలని నిపుణు లు సూచించారు. ఈ మేరకు సోమవారం మంచిరోజు కావ డం వల్ల అదనపు కలెక్టర్ కా ర్యాలయం ను పెన్ గంగా భవ న్ కు మార్చారు. ఈ మేరకు జిల్లా కేంద్రం లోని పెన్ గంగ భవన్ లో అదనపు కలెక్టర్ కా ర్యాలయం ను ప్రారంభించి, ప్ర జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదన పు కలెక్టర్ శ్యామలాదేవి ప్రత్యే క పూజలు చేశారు.ఈ కార్యక్ర మంలో రెవెన్యు కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తే చట్టపర మైన చర్యలు తప్పవు

**ఇచ్చోడ సిఐ బండారి రాజు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)



గంజాయి సాగు చేస్తే చట్ట పర మైన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బం డారి రాజు హెచ్చరించారు. గుట్టు చప్పుడు కాకుండా సా గు చేస్తున్న గుడిహత్నూర్ మండలం లో 10 , సిరికొండ మండలంలో 13 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకు న్నామన్నారు. మొత్తం 23 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నా మని పేర్కొన్నారు పంట చేలలో రహస్యం గా గంజాయి పండిస్తున్న ముగ్గురి పై కేసు నమోదు, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.సిరికొండలో ఒకరు, గుడిహత్నూర్ లో ఇద్దరు తం డ్రి కొడుకుల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక నుం చి వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేస్తామని అన్నారు. గుడి హత్నూర్ మండ ల కేంద్రంలోని జయ బా య్ పరమేశ్వర్ (35), జయ బాయ్ అంకుశ్ (54), సిరికొండ మండలం పోచంపల్లి హామ్లెట్ ముత్యం పేట్ గ్రామానికి చెంది న సదం సోనెరావు( 88)ల వద్ద 13 గంజాయి మొక్కలు లభిం చాయని తెలిపారు.జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మా ర్చేందుకు జిల్లా పోలీసు యం త్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే గత రెం డు రోజుల్లో గుడిహత్నూర్, సిరికొండ ప్రాంతాలలో పంట చేలలో గంజాయి మొక్కలు పండిస్తున్న ముగ్గురిపై కేసు న మోదు చేసి అరెస్టు చేసి రి మాండ్ కి తరలించడం జరి గిందని ఇచ్చోడసీఐ బండారి రాజు తెలియజేశారు.గంజాయి యువత భవిష్యత్తును నాశ నం చేస్తుందని, దేశ భవితవ్యం డ్రగ్స్ గంజాయి వల్ల చెడిపోతా యని, గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. గం జాయి పండించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ, కఠినమైన పోలీసు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి పండించిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగు తుందని తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయ డం, సేవించడం, రవాణా చే యడం చట్ట విరుద్ధం, ఉల్లం ఘించిన వారి పై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించా రు. గుడిహత్నూర్ లో ఇద్దరు వ్యక్తులు తండ్రీ కొడుకుల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పది గంజాయి మొక్క లు స్వాధీనం చేసుకొని రి మాండ్ కు తరలించడం జరి గిందని,అదేవిధంగా సిరికొండ మండలం లో ఒక్కరి వద్ద 13 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని సిరికొండ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేసి రి మాండ్ కు తరలించడం జరి గింది అని తెలిపారు. గంజా యిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు కట్టుదిట్టమైన చ ర్యలు చేపడుతుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో గుడిహ త్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిరి కొండ ఎస్సై పూజ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బతుకమ్మ సంబరాలు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి



జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గునుగు, తం గేడు, తీరు రుద్రాక్షాలు, బంతి, చామంతి, తీరొక్క పూలతో, తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ ఇది. పర్యావర ణ పర్యావరణాన్ని గౌరవించే పండుగ ఈ బతుకమ్మను గౌర మ్మ అని కూడా అంటారు. ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిం చేలా ఉంటుంది.ఈ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం భాద్ర పద అమావాస్య నుండి అశ్వ యుజ శుక్ల అష్టమి వరకు తొ మ్మిది రోజులు బతకమ్మ పం డుగను తెలంగాణ రాష్ట్రమం తటా ఘనంగా జరుపుకుంటా రు.ఈ బతుకమ్మ పండుగను కథలు కథలుగా చెప్పుకుంటా రు. పూర్వము చోళ రాజు ధ ర్మాంగుడు అనేవారు ఉండేవా రు. అతనికి చాలా సంవత్సరా లు సంతానం లేదు. ఎన్నో తప స్సులు,ప్రార్థనల తర్వాత ఒక ఆడబిడ్డ జన్మించింది. ఆ బిడ్డ పేరు బతుకమ్మ అని పెట్టారు. బతుకు అంటే జీవితం, అమ్మ అంటే స్త్రీ అని అర్థం.అలాగే ఇంకో కథ శివుడితో లేని పార్వ తిని గౌరమ్మ బతుకమ్మగా కొ లుస్తారు.ఈ పండుగను 9 రోజులు ఘనంగా జరుపుకుంటా రు. చెరువు, కుంటలు, నిండి ఆలుగు పరంగా పాడిపంటల తోటి పల్లెలు మురువంగా పల్లె పాటలు పాడి పడుచులు ఆ డంగా అంటూ పండు వెన్నెల్లో మహిళలంతా కోలాటమాడు తూ సరదాగా జరుపుకునే పం డుగ. మొదటిరోజు.ఎంగిలి పూల బతుకమ్మ,రెండవ రోజు. అటుకుల బతుకమ్మ, మూ డ వరోజు. ముద్దపప్పు బతకమ్మ నాలుగవ రోజు. నాన బియ్యం బతుకమ్మ,ఐదవ రోజు. అట్ల బతుకమ్మ, ఆరవ రోజు. అలిగి న బతుకమ్మ, ఏడవ రోజు. వే పకాయ బతుకమ్మ,ఎనిమిదవ రోజు. వెన్న ముద్ద బతుకమ్మ, తొమ్మిదవ రోజు. సద్దుల బతు కమ్మ ఇలా ప్రతిరోజు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి తీరు తీరు నైవేద్యములు రోజు కు ఒక తీరు సమర్పిస్తారు. ఈ బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకునే పండుగ స్త్రీ శక్తిని చాటే పండుగ.సద్దుల బతుక మ్మ రోజు అమ్మలక్కలంతా ప ట్టుచీరలు కట్టుకొని ఆడబిడ్డ లు పుట్టింటి బిడ్డలంతా పిండి వంటలు చేసి పాటలు పాడు కుంటూ కోలాటమాడుకుంటూ ఊరి చివరి చెరువు కట్ట వరకు వెళ్లి అక్కడ బతుకమ్మను ని మజ్జనం చేస్తారు. పిల్ల పాప లు, పాడిపంటలు సల్లంగా ఉం డాలని, మల్లోచ్చే ఏటికి మరల రావాలనిమహిళామణులంతా మొక్కులు మొక్కి బతుకమ్మ ను సాగనంపుతారు. ఈ బతు కమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ఘనంగా ని ర్వహిస్తుంది.ఈ సందర్భంగా జిల్లాలో ఆయా సంబంధిత శా ఖలలో బతుకమ్మ సంబరాలు నేటి నుండి ప్రారంభించనున్నా రు. మొదటగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల కు సంబందించి, ఎస్సీ డెవల ప్మెంట్ కార్పొరేషన్ శాఖ లో నేడు సాయంత్రం 4 00 గం టలకు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. జిల్లాలో బతుకమ్మ ఉత్స వాలను వైభవంగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బ తుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారుల స మన్వయంతో జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహిం చాలని అన్నారు. మున్సి పా లిటీలు గ్రామాలలో బతుక మ్మ ఆడే ప్రాంతాలు, బతుక మ్మను నిమజ్జనం చేసే చెరువు లు, ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చే యాలని, మైక్ ఏర్పాటు చే యాలని, పరిసరాలను శుభ్రప రచాలని, నిమజ్జనం ప్రాంతం లో గజ ఈతగాళ్లను అందుబా టులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబ రాలకు కమిటిని ఏర్పాటు చే యడం జరిగిందని, అందులో అదనపు కలెక్టర్ ఛైర్మెన్, డి డ బ్లు ఓ, ఎస్సీ డెవలప్మెంట్, ప్ర జా సంబంధాల శాఖ, రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్, యూత్ శాఖల అధికారులను సభ్యులుగా ఏర్పాటు చేయ దం జరిగిందని కలెక్టర్ తెలిపా రు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ నవరాత్రులు ప్రారంభం

# వాడవాడలా సేవ ఊరేగింపు

ఖానాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)



ప్రతి సంవత్సరం జరిగే దసరా నవరాత్రుల సందర్భంగా ఈ సంవత్సరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి వేద పండితులు ఆలయ యజ్ఞచార్యులు చక్రపాణి నరసింహామూర్తి ఆధ్వర్యంలో సంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక పూజలు భక్తుల మధ్య జరిపి వాడ వాడల వీది వీధినా సేవ ఊరేగింపు కార్యక్రమం సోమవారం రాత్రి 7 గంటల నుండి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న నిమ్మల రమేష్ తో పాటు కమిటీ సభ్యులు ఘనంగా ప్రారంభించారు మొదట ఆలయంలో సేవ పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారి మూర్తులను విగ్రహాలను శోభాయమానంగా అలంకరించి ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి వాడలకు భక్తులు మేళతాళాలు మధ్య ప్రారంభించారు ఈనెల 22 నుండి అక్టోబర్ 2 విజయదశమి దసరా వరకు ఊరేగించనున్నారు

**పల్లకి సేవ ఊరేగింపు వీధుల వారీగా సేవా కార్యక్రమాలు**

శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థాన విజయదశమి నవరాత్రుల బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ప్రారంభమైన ఊరేగింపు పల్లకి సేవా కార్యక్రమం మొదటిరోజు సోమవారం సాయంత్రం 7 గంటల దేవాలయ ప్రాంగణం నుండి బయలుదేరి లారీగడ్డ శాంతినగర్ శివాజీ నగర్ సాయి నగర్ మీదుగా శ్రీ రామ్ నగర్ వరకు అక్కడ నుండి నేరుగా పోలీస్ స్టేషన్ మిదిగా జగన్నాథ్ చౌరస్తా నుండి 25వ తేదీ వరకు యధావిధిగా కొనసాగాగి ఆలయానికి చేరుకుంటుందన్నారు అలాగే 26 శుక్రవారం రోజున సాయంత్రం 7 గంటలకు ఆలయ ప్రాంగణం నుండి లారీ అడ్డ శాంతినగర్ చౌరస్తా మీదుగా శివాజీ నగర్ లోని శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ వరకు అక్కడి నుండి అంగడి బజార్ మీదుగా పోలీస్ స్టేషన్ ముందు నుండి తిరిగి ఆలయ ప్రాంగణం చేరుకుంటుందన్నారు 27న శనివారం పద్మావతి నగర్ నుండి టవర్స్ కాలనీ మీదుగా ఇంద్రానగర్ తిరిగి ఆలయ ప్రవేశం 28 ఆదివారం రోజున వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా పద్మశాలి సంఘ భవనం నుండి మార్కెట్ కమిటీ రోడ్డు బిసి రాజన్న ఇంటి ముందు శాంతినగర్ చౌరస్తా మీదుగా ఆలయ ప్రవేశం 29న సోమవారం లారీ అడ్డ విద్యానగర్ రాజీవ్ నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు తిరిగి లారీగడ్డ మీదుగా ఆలయ ప్రవేశం 30 మంగళవారం తిరిగి శాంతినగర్ ఇస్తరాములు ఇంటి ముందుగా గురుజు మీదుగా బీసీ కాలనీ వరకు తిరిగి శాంతినగర్ చౌరస్తా మీదుగా ఆలయ ప్రవేశం అక్టోబర్ 1 బుధవారం రోజున దేవస్థానం ఆలయ ప్రదక్షణ ఇస్తామన్నారు తిరిగి విజయదశమి రోజున ఉదయం 10 గంటలకే శాంతినగర్ శివాజీ నగర్ శ్రీరాంనగర్ విదంగా గోదావరి తీరం వరకు అక్కడ జరిగే సెమీ(జంబీ) పూజలు నిర్వహించి తిరిగి పోలీస్ స్టేషన్ మీదుగా ఆలయ ప్రవేశం ఉంటుందని తెలిపారు భక్తులు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలను గమనించి వీధుల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ పదార్థాలు స్వీకరించాలని ఆలయ యజ్ఞచార్యులు చక్రపాణి నరసింహా మూర్తి తో పాటు సహా అర్చకులు నిమ్మగడ్డ నాగరాజు తెలిపారు ఆలయ పల్లకి సేవ వీధి వీధిన ఊరేగింపు కార్యక్రమాల్లో స్థానిక బిజెపి పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ తదితర భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు దుర్గా, శారద దేవి నవరాత్రి ఉత్సవ శుభా కాంక్షలు

**దుర్గా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు**
**రాత్రి సమయాలలో షీ టీం స్పె షల్ ఆపరేషన్ నిర్వహణ**
**మహిళలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా, మహిళా సి బ్బందితో ప్రత్యేక బందోబస్తు**
**మహిళలు అత్యవసర సమ యాలలో డయల్ 100 ను సం ప్రదించాలి**
**నిమర్జన ఉత్సవాలను సరైన సమయంలో పూర్తి చేయాలి**
**జిల్లా వ్యాప్తంగా గణపతి నిమ జ్జన ఉత్సవాలలో దాదాపు 15 డీజేలు స్వాధీనం**
**నిర్వాహకులపై కేసులు నమో దు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)

సోమవారం నుండి జిల్లా వ్యా ప్తంగా దుర్గా, శారదాదేవి ల శరన్నవ రాత్రి ఉత్సవాల ప్రా రంభం సందర్భంగా జిల్లా ప్రజ లందరికీ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ శుభాకాంక్షలు తెలి పారు. ముఖ్యంగా దుర్గా నవ రాత్రి ఉత్సవాలలో, నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అను మతులు లేవని, సుప్రీంకోర్టు ని యమ నిబంధనలను లోబడి సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చే సుకోవాలని సూచించారు. గణ పతి నవరాత్రి ఉత్సవాలలో ని బంధనలు ఉల్లంఘించిన జిల్లా వ్యాప్తంగా 15 మంది డీజే య జమానులపై కేసుల నమోదు చేసి డీజేలను స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. రాత్రి సమయాలలో మహిళలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో శారదా దేవి మండప కమిటీల వద్ద ప్రత్యేకంగా మహిళా సి బ్బందిచే, షీ టీం బృందాలచే నిఘా ఏర్పాటు చేయడం జరు గుతుందని తెలిపారు. మహిళ లకు ఈవిటీజింగ్ కు, ఆకతా యిలు వేధింపులకు, వికృతి చే ష్టలకు ఎలాంటి ఆస్కారం లే కుండా పటిష్టమైన చర్యలు చే పడుతున్నట్లు తెలిపారు. మ హిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యం త్రాంగాన్ని సంప్రదించి సహా యాన్ని పొందవచ్చునని సూ చించారు. రాత్రి సమయాలలో యువత అనవసరంగా తిర గ డం మానివేయాలని సూచిం చారు. మహిళలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో యువత, తెలియని వారు వారిని వీడి యోలు తీయడం, వికృత శా ష్టాలు చేయడం చేస్తే చట్ట ప్రకా రం చర్యలు తప్పవని హెచ్చ రించారు. ముఖ్యంగా మండ పాలలో యువత రాత్రి సమ యాలలో నిద్రించే విధంగా స రైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వీలైనంతవరకు మండపాల వద్ద సీసీటీవీ కెమె రాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. మహిళ లు చైన్ స్నాచింగ్ పట్ల అప్రమ త్తతో వ్యవహరించాలని సూ చించారు.పోలీసు యంత్రాంగం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ ప ర్యవేక్షిస్తుందని తెలిపారు.దుర్గా నవరాత్రి ఉత్సవాలలో పట్ట ణంలో ప్రత్యేకంగా క్లస్టర్,సెక్టార్ స్థాయిగా విభజించి బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలి పారు. సమస్యాత్మక ప్రాంతాల లో పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ద సరా పండగకి సొంత ఊర్లకు వెళ్లేవారు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిం చాలని, విలువైన సామాగ్రిని వస్తువులను ఇంట్లో ఉంచకుం డా చూడాలని తెలిపారు. ము ఖ్యంగా నిమర్జనం ఉత్సవాల ను నిర్ణీత సమయంలో పూర్తిచే సి ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యు లు పర్యవేక్షించాలని సూచిం చారు.

## సైబర్ వారియర్స్‌తో సమావేశం

**సైబర్ వారియర్స్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి**
**రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల సైబర్ వారియర్స్ తో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ వారియర్స్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు . టిజిసిఎస్బి హైదరాబాద్ వారు పంపించిన టీ షర్ట్ లను సైబర్ వారియర్స్ కు ఈ సందర్భంగా అందజేశారు. సిపి మాట్లాడుతూ, సైబర్ వారియర్స్ గా పని చేస్తున్న వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని మీమీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలని, చైతన్య పరచాలని సూచించారు. సైబర్ వారియర్స్ కు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ విధులలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇన్వెస్టిగేషన్ నిర్వహించి సైబర్ బాధితులకి న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు . రామగుండము కమిషనరేట్ పరిధి లో ఇటీవల ఈ నెల 13 న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 134 సైబర్ కేసులలో 41,81,824 రూపాయలను బాధితులకు సంబంధిత అకౌంట్ లకు రిఫండ్ కావడం జరిగిందన్నారు . లోక్ అదాలత్ సంబంధించి అధిక కేసులు రిఫండ్ అయ్యేలా కృషి చేసిన ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలను ఇచ్చారు .. ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సీసీ హరీష్, సైబర్ వారియర్స్, ఇతర పోలీస్ సిబ్బంది హాజరు అయ్యారు.

## సింగరేణి లాభాలలో విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను కూడా గుర్తించాలి

**విశ్రాంత ఉద్యోగులకు కూడా వచ్చిన లాభాలల్లో వాటా ఇవ్వాలి**





మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

సింగరేణి లాభాలలో విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను కూడా గుర్తించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ . సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పుట్టెడు బండ క్రింద అనుక్షణం మృత్యు గుహారాలలో పని చేసి గత 24 సంవత్సరాల నుంచి సింగరేణి లాభాల బాటకు పునాది వేసిన ఉద్యోగులు చాలా మంది వివిధ కారణాల వలన పదవి విరమణ పొందారని, వారి కుటుంబాలు అతి తక్కువగా కరువు భత్యం లేని కనీస అవసరాలు తీర్చని పెన్షన్, వృధ్యాప్యంతో కూడిన వ్యాధులకు మందులు కొనుక్కోలేని హీన స్థితిలో జీవిస్తున్నారన్నారు . పదవి విరమణ చేసినప్పుడు వచ్చిన డబ్బు కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి హారతి కర్పూరం లాగా కరిగిపోయాయని, కార్మికుల సంఖ్య తగ్గడం, యాంత్రీకరణ పెరిగి లాభాలు గణనీయంగా పెరిగాయని, ఇందుకు అనుగుణంగానే పని చేసే ఉద్యోగులకు లాభాల వాటా గణనీయంగా 10 శాతం నుంచి 34శాతం పెరిగి వేల రూపాయల నుంచి లక్షల రూపాయలకు పెరగడం సంతోషకరమన్నారు .నేడు గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 6384 కోట్ల లాభాల్లో, 4,034 కోట్లను సింగరేణి అభివృద్ధి కి, మిగిలిన 2360 కోట్లు కార్మికులకు లాభాలు చూపించి వాటిలో 34 శాతం కార్మికులకు లాభాల వాటా క్రింద 804 కోట్లు పంచనున్నారని ,ఇంతటి అభివృద్ధి బాటలు వేసిన విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం పట్ల యాజమాన్యంకు కనికరాము లేదని అన్నారు .కొన్ని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు( ఓఎన్ జి సి,గెయిల్)లాంటి రిటైర్డ్ ఎంప్లాయిస్ రికగ్నిజేషన్ స్కీం అమలు పరుస్తూ ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తున్నారని, సింగరేణి కార్మికుడు సరిహద్దులో పని చేసే సిఫాయి తో సమానం అని మాటలతో సరిపెట్టడం జరుగుతుందన్నారు . కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ ,డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ పేరుతో కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సంస్థ చెల్లిస్తుందని, చివరకు ప్రభుత్వ పాఠశాలలోని బల్లలకు, కుర్చీలకు, బ్లాక్ బోర్డులకు 149 కోట్లు సింగరేణి సంస్థనే ఇస్తుందని, సింగరేణి సంస్థ గడించిన లాభాల నుంచి 3 శాతం ప్రతి సంవత్సరం పెన్షన్ ఫండ్, సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ కు కేటాయించడం వలన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, ఉచిత అపరిమిత మెరుగైన వైద్య సౌకర్యం కల్పించవచ్చున్నారు . సంస్థ మార్గదర్శకులైన విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటాలో కొద్దిగా ప్రకటిస్తే అంతర్జాతీయంగా సింగరేణికి పేరు ప్రఖ్యాతులు మారుమ్రోగేవని అభిప్రాయపడ్డారు .

**విశ్రాంత ఉద్యోగులకు కూడా వచ్చిన లాభాలల్లో వాటా ఇవ్వాలి..**

**గజేల్లి వెంకటయ్య ,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, మంచిర్యాల జిల్లా**

సింగరేణి సంస్థ ఈ స్థాయి అభివృద్ధిలో కి రావడానికి, ఇంత లాభాలు ఆర్జించడానికి విశ్రాంత ఉద్యోగుల కష్టం కూడా ఉన్నదని వచ్చిన లాభాలల్లో విశ్రాంత ఉద్యోగులకు కూడా వచ్చిన లాభాలల్లో వాటా ఇవ్వాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య మరొక ప్రకటనలో సి.ఎం , డిప్యూటీ సిఎం ,సింగరేణి సి ఎం డి కి విజ్ఞప్తి చేశారు. 34 శాతం అనగా 819 కోట్లు ఈ వాటాను అధికారులకు, కార్మికులకు ఒక్కొక్క కార్మికునికి సగటున 1,95,610 అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి ఒక్కరికి 5,500 ఇవ్వడం జరుగుతుందని, 35 నుంచి 40 సంవత్సరాలలో తమ రక్తాన్ని చమటగా మార్చి మృత్యువు గృహాలాంటి ప్రకృతి విరుద్ధంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈనాడు సింగరేణి సంస్థకు ఇన్ని వేల కోట్ల లాభాలు రావడానికి ప్రముఖ పాత్ర వహించిన సింగరేణి అభివృద్ధికి అహర్నిశలు పాటు పడ్డ సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా సింగరేణి కి వచ్చిన లాభాలల్లో వాటా ఇవ్వాలని సింగరేణి యాజమాన్యన్ని , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు .

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తనకు గ్రామ శివారులో గల భూమి ఆస్తులు ఉన్న వారి పేర్లు తొలగించి అసలు పట్టాదారులు అయినా తమ పేరిట పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఎ.ఐ.ఎస్.బి. విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట బి.సి. వసతి గృహం, బెల్లంపల్లి ఎస్.సి. వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెన్నూర్ పట్టణానికి చెందిన కౌట్ల సతీష్ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని తన ఇంటికి ఇంటి పన్ను అధికంగా వస్తుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రసూల్ బి తన భర్త మరణించారని, తన పిల్లలు తన పోషణ చూసుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామానికి చెందిన పెంద్రం యశ్వంత్ రావు తాను దివ్యాంగుడను అని, గత 10 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.హాజీపూర్ మండలం బుద్ధిపల్లి గ్రామానికి చెందిన ఐరగడ్డ దేవమ్మ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్చి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్ మండలం గోపాల్ నాగారం గ్రామానికి చెందిన గాజుల తిరుపతి, గాజుల వెంకటేశం, గాజుల రవి తమ తండ్రి పేరిట తాండూర్ గ్రామ శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరుట చూపుతోందని,ఈపొరపాటున సవరించి తమ పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామానికి చెందిన రైతులు తమ చేనులోనికి వెళ్లడానికి దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు లాభాల వాటా 34 శాతం..

## సగటున ఒక్కొక్క కార్మికుడికి 1.95 లక్షల బోనస్

-మొదటిపేజీ తరువాయి

ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34 శాతం లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున 1,95,610 వరకు లభిస్తాయి. గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా 8,289 మేర లాభాల బోనస్ లభించనుండటం విశేషం. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి 1,87,321 లాభాల బోనస్ చెల్లించడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది 5,500 బోనస్ ను కూడా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రజా ప్రభుత్వం చెల్లించిందన్నారు

**తెలంగాణలో గనులన్నీ సింగరేణికి దక్కేలా చూస్తాం:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా ప్రత్యేక చొరవ చూపనున్నామని, గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలంపాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు . సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు ధీటుగా పనిచేయాలని, ఓపెన్ మార్కెట్లో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే, సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు అమ్మే స్థాయికి ఎదగాలన్నారు . దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి సంస్థను మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు .

సింగరేణి ఇతర రంగాల్లోకి విస్తరించాలి:-

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని, కీలక ఖనిజ రంగంలో బ్లాకులు చేపట్టి అభివృద్ధిలో ముందుకు పోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు .సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరమై ఉంటాయని కాబట్టి సాధించిన నికర లాభాల్లో సుమారు 4,034 కోట్లను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరిగిందని, సింగరేణి కార్మికులు సింగరేణి అభివృద్ధికి సహకారం అందించాలని, కార్మిక సంఘాలు కూడా సహకరించాలన్నారు . ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ, సింగరేణి సంస్థ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించిందని, కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించిందని, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చేపట్టనున్నదన్నారు .




**లాభాల వాటా బోనస్ ప్రస్థానం 2000 నుండి 2 లక్షల వరకు....**

1999-2000 సంవత్సరంలో తొలిసారిగా సంస్థను కాపాడాలని, ఉద్యోగుల్లో పని సంస్కృతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం లాభాల వాటా బోనస్ ను ప్రకటించింది. ఆ సంవత్సరంలో వచ్చిన లాభాలు 300 కోట్లు కాగా యాజమాన్యం 10 శాతం బోనస్ ప్రకటించింది. ఇది 30 కోట్లు మాత్రమే. నాడు సింగరేణిలో పనిచేస్తున్న 1 లక్ష 7 వేలమంది కార్మికులకు ఈ 30 కోట్లను పంచగా ఒక్కొక్కరికి 2782 బోనస్ లభించింది. 2000-2001 లో సగటున ఒక్కో ఉద్యోగికి 805 చొప్పున బోనస్ లభించింది. అప్పట్లో కార్మికుల సగటు జీతం 8,500 మాత్రమే కావడం గమనార్హం. ఇప్పుడు సగటున జీతం 1.7 లక్షలుగా ఉండటం విశేషం. గత ఏడాది ప్రజా ప్రభుత్వం 33 శాతం లాభాల వాటా బోనస్ ను ప్రకటించారు. మొత్తం 763 కోట్లను 33 శాతం లాభాల వాటా కింద పంపిణీ చేయగా ఒక్కొక్కరికి సగటున 1 లక్ష 87 వేలు బోనస్ కాగా,ఈ ఏడాది నికర లాభాలలో కేటాయించబడిన 2360 కోట్లలో, 34 శాతం శాతం లాభాల వాటా బోనస్ ప్రకటించగా ఒక్కొక్కరికి సగటున 1,95,610 లు లభించనున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చెల్లించిన లాభాల బోనస్ తో పోలిస్తే ఈసారి మంచి మెరుగుదల కనిపిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల చెల్లింపు తర్వాత లాభాలు.4701 కోట్లు కాగా 2024 25 లో ఇవి 36 శాతం వృద్ధితో 6394 కోట్లకు చేరాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారుల హర్కర వేణు గోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి.బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, శ్రీమతి మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన జనక్ ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జెడ్ పి టి సి/ ఎం పి టి సి, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టేందుకు విధివిధానాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో వార్డు సభ్యుల స్థానాలు సర్పంచ్, ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు జనాభాను ప్రామాణికంగా తీసుకోవాలని 2019లో స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల రిజర్వేషన్లు, 2011 జనాభా, 2024 సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన వెనుకబడిన తరగతుల గణన ప్రామాణికంలో తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని సర్పంచ్, వార్డులకు నిబంధనలను పాటించాలని, రిజర్వేషన్ల ప్రక్రియలు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా చేపట్టి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## యూరియా కొరత తీర్చాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి**

మంచిర్యాల జిల్లాలో అన్ని మండలాల్లో యూరియా కొరత ఉందని ఆ కొరత తీర్చాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు యూరియా లేక అల్లల్లాడుతున్నారన్నారనీ ప్రస్తుతం రైతులు వేసుకున్న వరి పైరు పొట్ట దశకు చేరుకున్న తరుణంలోసరిపడ యూరియా లేకపోవడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఇంత యూరియా కొరత లేకుండా అందించారనీ అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా దొరకడమే గగనమైందన్నారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిల్చోని తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ఒక్క పాస్ బుక్కు ఒకే యూరియా బస్తా ఇవ్వడం సరికాదన్నారు. ఎకరానికి ఒక యూరియా బస్తా ఇచ్చి రైతులను ఆదుకోవాలనీ కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణంలో నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి







**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలో భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం, అటవీ శాఖ అనుమతులపై చర్యలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు హైదరాబాద్ నుండి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారి, రవాణా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో ముంపునకు గురవుతున్న భూములు, ఇండ్లు, ఇతర ఆస్తుల వివరాలను సేకరించి వారికి మెరుగైన నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అటవీ శాఖ అనుమతులు, కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి సంబంధిత యజమానులకు నష్టపరిహారం అందించాలని తెలిపారు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు లతో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భూములు ఇండ్లు, ఇతర ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులపై న్యాయస్థానం తీర్పుతో సంబంధిత యజమానులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో రహదారుల నిర్మాణాలకు అటవీ శాఖ అనుమతుల కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పోరు బాట పట్టిన జలపతి రావుతో త్వరలో ప్రజాజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**



అతి పిన్న వయసులోనే పోరాట బాట పట్టిన ఆత్రం జలపతి రావు.తన వెనుకబడిన అటువంటి సమాజం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను వెలిక్కి తీస్తూ తన దైన శైలిలో ప్రజల్లో పాతుకుపోతున్న జలపతి రావు. త్వరలో జలపతి పోరాట బాట చరిత్ర మీ ప్రజాజ్యోతిలో ప్రత్యేక కథనంలో ఆయన మాటల్లోనే ముఖాముఖి కార్యక్రమంలో విందాము ఆయన పోరాట బాట సమాజ కోసం సమ సమాజ కోసం అలుపెరుగని పోరు బాట పట్టిన ఆయన కథనం పలువురికి ఆదర్శనీయం అని తెలుస్తుంది. బయపడని నైజం ఎదురించే తత్వం అన్యాయం జరిగితే పోరాటే ధ్యేయంగా ఆయన పోరు బాట మానవ సేవే మాధవ సేవగా అనుసరించి స్వీకరించి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్యల ఒక వారధిగా సమస్యలు పరిష్కరించు కోవడంలో తనవంతు దృఢ సంకల్పం ప్రయాణిస్తున్నారు. మరో సంచికలో ప్రత్యేక కథనం.

## మంచిర్యాల పురపాలక సంస్థ పరిధిలో నెలకొన్నసమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం,నాయకులు**



మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

మంచిర్యాల పురపాలక సంస్థ పరిధిలో నెలకొన్న సమస్యలైన పారిశుధ్యం,వీధి దీపాల ఏర్పాటు, చిన్న బిన్నమైన రోడ్ల కి మరమ్మత్తులు లాంటివి వెంటనే పరిష్కరించాలని మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం, ఇతర పార్టీ నాయకులు డిమాండ్ చేశారు . మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాను సారం మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి ఈ మేరకు సోమవారం వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా గాదె సత్యం మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ పండుగ దృష్టిలో పెట్టుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో నెలకొన్న సమస్యలను, అనగా మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత, కార్పొరేషన్ పరిధిలోని పారిశుద్ధ్యం చిన్నా , భిన్నంగా మారడం జరిగిందన్నారు. వెంటనే పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని, అలాగే కార్పొరేషన్ ఏర్పడక ముందు సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ ఆడే ప్రతి ప్రదేశంలో లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందిని, ఈసారి కూడా అదే విధంగా ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలోని గ్రామాలలో, పాత మున్సిపాలిటీల లో రోడ్లు గుంతల మయంగా,చిన్నా , భిన్నంగా మారడం జరిగిందని, వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాల్సిందిగా అధికారులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## అంగన్వాడీ సెంటర్‌లలో మెనూ పాటించక నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

**ప్రశ్నించే గొంతులను అణచివేతకు గురిచేస్తే సహించేది లేదు**

**కోలాం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం జలపతి రావు**

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):




ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో మెనూ పాటించాలి,ప్రశ్నించే గొంతులను అణచివేతకు గురిచేయడం సమంజసం కాదని జిల్లా కోలాం సంఘం అధ్యక్షుడు జలపతి రావు అన్నారు.వాంకిడి మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రం నుంచి సరుకులు పాలు, గుడ్లు పౌష్టికాహారం అందడం లేదని ప్రజలు, ప్రశ్నించే గొంతులు మీడియా ముఖంగా ప్రశ్నిస్తే దాన్ని కొంతమంది అంగన్వాడీ టీచర్లు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ఎనోలి కోలాం గూడలో అంగన్వాడీ టీచర్, ఆయా తిరగబడుతూ సమస్యపై నిలదీసిన వారిని వేధిస్తూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై తగు చర్యలకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. విధులు సక్రమంగా చేస్తే ప్రజలెందుకు బయటకు వస్తారని ప్రశ్నించారు.ఎనోలి కోలాం గూడలోని అంగన్వాడీ సమస్యను బహిర్గతం చేసిన సిడం పగ్గుకి అంగన్వాడీ టీచర్, ఆయా వలన రహస్య ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్లను ఉన్నతాధికారులు రిజిస్టర్లు పిల్లల తినే అంగన్వాడీ ఆహారాలను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## గాయపడిన మున్సిపల్ కార్మికుడు గోగర్ల శంకర్ కు న్యాయం చేయాలి

**టీఎస్ మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం**




మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ

గాయపడిన మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుడు గోగర్ల శంకర్ కు న్యాయం చేయాలని తెలంగాణా మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మిక సంఘం మంచిర్యాల గౌరవ అధ్యక్షులు దేవి సత్యం కోరారు . కాంటాక్ట్ కార్మికుడైన గోగర్ల శంకర్ సోమవారం ఉదయం ఇంటి నుంచి అనగా ఇందారం నుంచి మంచిర్యాలకు డ్యూటీ కై వస్తున్న సమయంలో అయన ప్రయాణిస్తున్న ఆటో కు సిసిసి కార్నర్ సమీపంలో ఆటోకు వీధి కుక్క అడ్డం రాగా అదుపు తప్పి ఆటో కిందపడి పల్టీ కొట్టగా అందులో కూర్చున్ ముగ్గురు కాంటాక్ట్ కార్మికులలో గోగర్ల శంకర్ కు గాయాలు ఎక్కువగా తగిలాయని తెలిపారు . కుడికాలు కి బలంగా దెబ్బలు తాకాయని, తోటి కార్మికులు ప్రమాద స్థలం నుంచి 108 కి ఫోన్ చేయగా వెంటనే 108 లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారని తెలియడంతోనే తెలంగాణ మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం , నాయకులు రామగిరి బానేష్ ,సుధమల్ల అశోక్ తోటి కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని ఆ కార్మికుల్ని పరామర్శించారు . వెంటనే మంచిర్యాల కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్ కు , మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ కు కూడా సమాచారం ఇచారు . అధికారులు కూడా సానుకూలంగా స్పందించారని వారు దూరంలో ఉన్నందున రాలేకపోయారని వచ్చిన వెంటనే కార్మికుని పరామర్శిస్తారని , అలాగే కార్మికునికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గౌరవ అధ్యక్షులు దేవి సత్యం తెలిపారు .

## బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



నస్పూర్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి

జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో బయో వ్యర్థాల నిర్వహణపై మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, వెంకటరమణ ఇన్సినరేటర్స్ ప్రతినిధులు, జిల్లా ఆసుపత్రి అధికారులు, తానా, తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులతో జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, డెంటల్ క్లినిక్ లు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు నమోదు చేసుకొని ఉండాలని, నమోదు చేసుకోని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుటకు 3 రంగులతో బకెట్లను ఏర్పాటు చేయాలని, పసుపు రంగు బకెట్ లో మానవ అవశేష వ్యర్థాలు, ఆపరేషన్ జరిగినప్పుడు తీసివేసిన భాగాలు, చీము, గడ్డలు, అంటువ్యాధులకు కారణమయ్యే వ్యర్థాలు, కాలం చెల్లిన మందులు, బ్లడ్ బ్యాగ్లు, ల్యాబ్ కల్చర్, స్పెసిఫిన్స్ వేయాలని, ఎరుపు రంగు బకెట్ లో ఐ.వి. సెర్చ్, బాటిళ్ళు, సిరంజ్లు, చేతి తొడుగులు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయాలని, నీలం రంగు బకెట్ లో వాడిన మెడిసిన్ వాయిల్స్, సూదులు, బ్లేడ్లు, లాన్సెట్స్ వేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో బయో మెడికల్ వ్యర్థాల నియమాలను పాటించాలని, బయో మెడికల్ వ్యవస్థను వెంకటరమణ ఇన్సినరేటర్స్ కు అప్పగించాలని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు వెంకటరమణ ఇన్సినరేటర్స్, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలితో సమన్వయం చేసుకోవాలని, లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా ఎలాంటి వ్యర్థాలను బయట పడవేయకుండా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు నివేదించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా, కృపాబాయి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ సమన్వయకర్త రంజిత్ కుమార్, వెంకటరమణ ఇన్సినరేటర్స్ –కరీంనగర్ సమన్వయకర్త తిరుపతి, ఐ. ఎం. ఎ. వైద్యులు డా సాల్మన్ రాజు, డా రవిప్రసాద్, డా శ్రీధర్, మున్సిపల్ కమీషనర్లు, ఎస్.ఓ. కాంతారావు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాట పై రాష్ట్ర ప్రభుత్వ, సింగరేణి యాజమాన్యం కలిసి కార్మిక వర్గాన్ని మరొకసారి మోసం చేశాయి

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు**





మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ

లాభాల వాట పై రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యం కలిసి కార్మిక వర్గాన్ని మరొకసారి మోసం చేసి నయవంచరకు గురిచేశాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మండి పడ్డారు . సోమవారం వారు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ, 2024–25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలను ప్రకటనలో జాప్యం చేస్తూ నేడు ప్రకటించిన లాభాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యం కలిసి కార్మిక వర్గాన్ని మరొకసారి మోసం చేసి నయవంచరకు గురిచేశాయని , గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా లాభాలను కంపెనీ భవిష్యత్ తరాల కోసమని రాష్ట్ర ప్రభుత్వము , యాజమాన్యం పక్కదారి పట్టిస్తున్నదన్నారు .2023–24 ఆర్థిక సంవత్సరంలో 4701 కోట్ల రూపాయల నికర లాభాలలో అన్ని పన్నులు పోగా అందు లో నుంచి కంపెనీ భవిష్యత్తు తరాల కోసమని 2289 కోట్లలను పక్కకు పెట్టి మిగతా 2412 కోట్ల మీద 33 శాతం అని చెప్పి 796 కోట్ల రూపాయలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు, యాజమాన్యము ప్రకటించడం జరిగిందని , ఈ ఒక్క మోసాన్ని గుర్తించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేవలం కార్మిక వర్గానికి ఇచ్చింది 16.9 శాతం మాత్రమే అని, ఆడిట్ షీట్లు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు .అదే మోసాన్ని నేడు చేశారన్నారు .స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకుల సమక్షంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలు(అన్ని పన్నులు పోగా) 6394 కోట్లని ప్రభుత్వం, యాజమాన్యము ప్రకటిస్తూ 4034 కోట్లను కంపెనీ భవిష్యత్ తరాల కోసం పక్కకు పెడుతున్నామని చెప్పుతూ 2360 కోట్ల మీద 34 శాతం అని 802.4 కోట్ల ను మాత్రమే ప్రకటించి కార్మిక వర్గాన్ని కుట్రపూరితంగా మోసగిస్తూ నయవంచనకు గురి చేసిన్దన్నారు . ఈ లెక్కల ప్రకారం వాస్తవానికి ప్రభుత్వము యాజమాన్యం 12.6 శాతం మాత్రమే కార్మిక వర్గానికి ప్రకటించిందని, అంటే గత సంవత్సరం కంటే సుమారుగా నాలుగు శాతం లాభాలను కార్మిక వర్గానికి పంచుతూ అంకెల గారడితో లెక్కలను మారుస్తూ మోసపూరితంగా ప్రకటించిందన్నారు .ప్రభుత్వము, యాజమాన్యం లు ఇలాంటి అంకెల గారడి చేసి లాభాలను తక్కువ చూపెడితే కార్మిక వర్గం గుర్తు పట్టదని అనుకోవడం వారి భ్రమ అని అన్నారు .ఈ మోసాన్ని గుర్తించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చైతన్యవంతమైన కార్మిక వర్గాన్ని కలుపుకొని న్యాయం చేసే వరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ ,సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి


**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్**



కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండలం చౌకా గ్రామస్తులు తమ గ్రామానికి చౌక ధరల దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామ పరిధిలోని భీమన్నగూడ గ్రామానికి చెందిన కోలాం గిరిజనులు తమ గ్రామానికి బి. టి. రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం దస్నాపూర్ కు చెందిన ఆవిడపు శ్రీకర్ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన తురం రమేష్ తమ భూమిని అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం గూడ మామడ గ్రామానికి చెందిన మెస్రం యశోద తాను జి.ఎన్.ఎం. వృతి విద్య కోర్సు పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన మార్కొండ నారాయణ తమ ఇంటికి గృహ జ్యోతి పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం శివదాస్ నగర్ కు చెందిన బానోత్ దస్రు తాను దివ్యాంగుడను అయినందున ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన దుప్ట మల్లయ్య తాను వారసంతలు మరుగుదొడ్డి నిర్మించానని, నిర్మాణ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రసాధయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పండుగ పూట పస్తులేనా?



నస్పూర్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి


సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, సంక్షేమ హాస్టల్ల వర్కర్ల పెండింగ్ వేతనలు చెల్లించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ, ఎస్టీ, ఎస్సీ,బీసీ సంక్షేమ ప్రీ %ఒ% పోస్ట్ మెట్రిక్ హాస్టల్లల్లో పని చేస్తున్న వర్కర్లకు గత 5 నెలల నుండి 9 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి ప్రతి నెల నెల రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు, చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ దసరా పండుగ, పిల్లలు అందరు హాస్టల్ల నుండి ఇంటికి వచ్చారు. వారికి ఎం కొనిద్దామన్న, చేద్దామన్న, పండుగకు పైసలు లేవు.. రోజు పని చేసి జీతం లేక కుటుంబం మొత్తం పండుగ పూట పస్తులుండాలా..? అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం కొడుప మధునమ్మ ఎస్టీ గిరిజన హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని , జీవో 64 ను రద్దు చేయాలని , నిరవధిక సమ్మె చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె చేస్తున్న జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో లక్ష్మి, బుజ్జి, అలీబాయ్, పోసు, లక్ష్మణ్, నర్సయ్య తదితరులు వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో జోరుగా మెడికల్ మాఫియా

**అనుమతులు లేకుండా హాస్పిటల్‌లోనే మెడికల్ షాపులు**

**డాక్టర్ స్క్రిప్ట్ లేకుండానే మందుల విక్రయాలు**

ఆసిఫాబాద్/కొమురం భీం, జిల్లా సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): క్రైమ్ రిపోర్టర్



జిల్లాలో విచ్చలవిడిగా మెడికల్ మాఫియా జోరుగా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే హాస్పిటల్స్‌లో మెడికల్ షాపులు నడుస్తున్నాయి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయించడం వల్ల అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. జిల్లాలోని అనేక మెడికల్ షాపులు యజమానుల పేర్లతో కాకుండా, వేరే వారి పేర్లపై నడుస్తున్నాయి. ఫార్మసీ చదివిన విద్యార్థులు లేకపోయినా, నియమావళిని ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విషయాలను చూసే మెడికల్ పర్యవేక్షణ ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న ఈ మెడికల్ షాపులను వెంటనే మూసివేయాలని, అలాగే వాటికి సహకరిస్తున్న ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ముంబైలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ..



మందమర్రి , సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి) :

ముంబైలో జరిగిన సమీక్షా సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. సోమవారం ముంబైలోని ఎన్.టి.పి.సి కేంద్రంగా జరిగిన సమావేశంలో ఎన్.టి.పి సి, ఇండియన్ ఆయిల్, మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు పాల్గొని పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతు రామగుండం ప్రాంతంలో గాలి కాలుష్యం ఉందని విద్యుత్ కేంద్రాల కోసం భూములు కోల్పోయిన బాధిత కుటుంబాల పునరావాసం, పునర్నిర్మాణం ఆర్.ఎన్.ఆర్ సమస్యలు, ఎన్.టి.పి.సి.లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం, ఇటీవలి పైప్ లైన్ బ్లాస్టర్ ఘటన వంటి అంశాలన్నీ బలంగా ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యంతో పాటుగా పర్యావరణం తీవ్రమైన హానికి గురికావడం అస్సలు సహించబోమని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజలకు శుభ్రమైన గాలి పీల్చే హక్కు, సురక్షిత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు అని ఎంపీ గుర్తు చేశారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా సుస్థిరమైన పద్ధతులు, కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం, రాష్ట్ర పరిశ్రమలు నియంత్రణ సంస్థలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల హక్కులు ఒకే దారిలో సాగుతాయని అన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**... ఆన్లైన్ మోసాలను అరికట్టాలి**

**. ఎస్సై రాజశేఖర్**

కోల్ బెల్ట్(ఆర్కేపీ),సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)




రోజురోజుకి పెరుగుతున్న సైబర్ మోసాలపై పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గద్దరాగడికి చెందిన మహిళ ఫేస్ బుక్ లో వర్క్ ఫ్రం హెూం జాబ్ తో డబ్బులు సంపాదించాలని మోసపూరితమైన లింకును ఓపెన్ చేసి సైబర్ మోసగాళ్ల చెప్పిన విధంగా హెూటల్స్ కి సంబంధించిన రివ్యూలను,టాస్కులను పూర్తి చేసింది,తరువాత ఆన్లైన్ బిజినెస్ లో పెట్టుబడి పెట్టి అదిక డబ్బు సంపాదించవచ్చు అని నమ్మబలికి విడతలవారీగా 5 లక్షల రూపాయలను పెట్టుబడిగా పెట్టించారని సదరు మహిళ తిరిగి డబ్బులు రాకపోవడంతో క్రెడిట్ స్కోర్ పడిపోయిందని డబ్బులు తిరిగి రావాలంటే మరో ఐదు లక్షలు కట్టమని చెప్పడం జరిగింది సదరు మహిళా మోసపోయానని గమనించి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేసి అనంతరం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ..




మందమర్రి , సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):

మందమర్రి పట్టణానికి చెందిన తగురం రవికి సోమవారం పట్టణ కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు అనారోగ్యంతో ఆసుపత్రి పాలైనా నిరుపేదలకు వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఎండి జమీల్, కడారి జీవన్ కుమార్, ఉదయ్, బండి శంకర్ గౌడ్, ఆంజనేయులు, సట్ల సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసివర్షవాస్ ముగింపు కార్యక్రమానికి ఆహ్వానించిన జిల్లా బౌద్ధ సంఘం నాయకులు

వాంకిడి,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి )



రాష్ట్ర బొగ్గు గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని సోమవారం ఉదయం కలసి అక్టోబర్ 7న జేత్వాన్ బుద్ధ విగ్రహర్ లో నిర్వహించే వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి హాజరు కావాలని కోరడం జరిగిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే,గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లను సంప్రదించిన. తర్వాత సోమ వారం రాష్ట్ర బొగ్గు గనులు,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారినితో సమావేశమై ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. వాంకిడి మండల బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం నాయకులకు మాటిచ్చినట్లు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపినట్లు ఆయనందు లో తెలిపారు.వాంకిడి మండల బౌద్ధ సమాజ్ నాయకుల నిర్ణయం ప్రకారం సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి దుర్గం సిద్దార్థ ,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు,మాజీ మున్సిపాల్ కౌన్సలర్ సునీల్ డోంగ్రే లు రాష్ట్ర మంత్రిని కలిసి వారిలోఉన్నారు.

## దసరా సెలవులు అయ్యేలోపు వెంటనే నిర్మించి విద్యార్థులకు సౌకర్యం కల్పించాలి

**ప్రజావాణి ఫిర్యాదుల సందర్భంగా జిల్లా అద నపు కలెక్టర్ రాజేశం కు వినతి పత్రం సమర్పించి న పిడిఎస్యు జిల్లా ప్రధా న కార్యదర్శి జగ జంపు ల తిరుపతి**



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాలనాధికారి కార్యా లయంలో ప్రజావాణి ఫిర్యాదుల సందర్భంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి ఆధ్వర్యంలో నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్(టి) సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహ నూతన భవనాన్ని దసరా సెలవులు అయ్యే లోపు పూర్తిగా ప్రెసిడెంట్ హాస్టల్ భవనాన్ని నియో జకవర్గంలో చదువుకుం టున్న విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి అనంతరం పిడిఎస్యు నాయకులు శ్రీకాంత్ సమీర్లతో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి మాట్లా డుతూ!గత మూడు సంవ త్సరాల నుండి విద్యాభ్య సిస్తున్న భవనం ఉచ్చులు పడుతున్నాయని ఎలాం టి ముందస్తు చర్యలు లేకుండా విద్యార్థుల తల్లి దండ్రులకు సమాచారం ఇవ్వకుండా సిర్పూర్(టి) రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులకు 15 రోజులు సెలవులు ప్రకటించారు కానీ ఆలోపు నూతన భవనం చూపకుండా అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను ఆసిఫాబాద్, బెల్లంపల్లి,జైపూర్, మంచిర్యాల,కాజీపేట, జగిత్యాల, గురుకులాలకు తరలించాలని దీనివల్ల తల్లిదండ్రులకు దూరం కావడంతో ఆర్థికంగా అధిక భారం పెరుగుతుందని అన్నారు.విద్యార్థులకు కూడా ఆయా గురుకులా ల్లో స్థలం సరిపోక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని విద్యార్థుల తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి సౌకర్యం కోసం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా పాలనాధి కారి సిర్పూర్(టి) సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని దసరా సెలవు లలోపు నూతన భవనాన్ని నిర్మించి వెంటనే సిర్పూర్ (టి)లోనే ప్రారంభించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం.పీడీఎస్యు పక్షాన జిల్లా ప్రధాన కార్య దర్శి జగ జంపుల తిరుపతి డిమాండ్ చేశారు.లేనియె డల తల్లితండ్రులతో విద్యా ర్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని జిల్లా అధికారులను,ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్యు నాయకులు శ్రీకాం త్,సమీర్ పాల్గొన్నారు.

## ఇందారం ఎక్స్ రోడ్డు కూడలి వద్ద స్వర్గీయ గడ్డం వెంకటస్వామి( కాక) విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంజుపల్లి నర్సింగ్**



మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

మంచిర్యాల జిల్లా ఇందారం ఎక్స్ రోడ్డు కూడలి వద్ద స్వర్గీయ గడ్డం వెంకట్ స్వామి( కాక) విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంజుపల్లి నర్సింగ్ కోరారు. ఈ మేరకు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కాకా ,కోల్బెల్టు పారి శార్మిక ప్రాంతంలో ఒక సాధారణ కార్మిక నాయకునిగా ప్రారంభమై ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర కేంద్ర, మంత్రిగా పనిచేసి కార్మిక ,కర్షక వర్గానికి, ప్రజలకు, మహిళలకు అనేక సేవలు అందించారని, ఎన్నో పోరాటాల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పించిన మహనీయుడు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని అన్నారు .ఆయన విగ్రహాన్ని ఇందారం ఎక్స్ రోడ్ లో ప్రభుత్వమే అధికారికంగా విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనికోరమన్నారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీల పైన జరుగుతున్న దాడులను దలితుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే దృక్పథంతో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీని అణతి కాలంలోనే నియమించాలని , కమిటీలో ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులను తీసుకోవాలన్నారు. కొల్ బెల్ట్ లోనే అతిపెద్ద ప్రాంతమైన శ్రీరాంపూర్ లో వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఉద్యోగం సాధించాలని వివిధ ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలను వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల కోసం శ్రీరాంపూర్ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను ప్రభుత్వము, అలాగే సింగరేణి సంస్థ సంయుక్తంగా కలిసి ఏర్పాటు చేయాలని కోరారు. సడీ సర్కిల్ ను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగులకు సౌలభ్యంగా ఉంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండి వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రిపేరు కావడం జరుగుతుందని, కావున ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా వ్యాప్తంగా వస్తున్నటువంటి రోగులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, సీజనల్ కారణంగా వివిధ వ్యాధులతో జిల్లాలో వివిధ మారు మూల ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్న రోగులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రంగా డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి శ్రీనివాస్, తరాల విజయ్ కుమార్, వేముల శ్యామ్, రఘువరన్ ,బింగి సదానందం, కాల్వ సురేష్, కావటం శేఖర్, యు నరేష్, బి శంకర్ , మల్లమ్మ ,వెంకన్న, సారయ్యలు పాల్గొన్నారు.

## యురియ అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు.



బెజ్జూర్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):

మండలంలో రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది.కోనేరు అభిమానులు జావిద్ ఆలీ మాట్లాడుతూ మండలం లో 20 వేల ఓటర్లు ఉంటే 28 వేల ఎకరాలు సాగుచేస్తున్న ఎకరాకు 2 బస్తాలు అందించిన వంద శాతం రైతులకు యూరియా పంపిణీ జరిగేది కానీ ఇప్పటి వరకు కేవలం 50 శాతం యూరియా కూడా పంపిణీ చేయలేదుసుమారుగా 95 లారిల యూరియా ఎటు వెళ్ళింది . యూరియాను పక్క దారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలిఅన్నారు.రైతులు నానా కష్టాలు పడుతు ఎదురుచుస్తుతీవ్ర నిరాశ పడుతున్నారు.వేంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోనేరు అభిమానులు తేలిపారు.

## త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం దని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమాని పై కూడ కేసు నమోదు చేయబడతుం దని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వరాదనీ, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఈ ప్రమాదాలు వాహన యజమాని మరియు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించగల వని, కాబట్టి మైనర్ల కు వాహనం ఇవ్వరాదని ఎస్పీ సూచించారు.అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం,నెంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోబడతా యని,తెలిపారు.కొందరు వాహనదారులు నెంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారు. వీలైనంత త్వరగా, అన్ని వాహనాల నెంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగు ణంగా సరిగ్గా ఏర్పాటు చేయాలి. లేకపోతే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబ డతాయి. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధ నలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని తెలిపారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉపయోగించి చైన్ స్నాచింగ్ మరియు ఇతర అసాంఘిక కార్య కలాపాలు నిర్వహించే అవకాశం ఉన్నందున, నిరంతర తనిఖీలు జిల్లా పోలీస్ శాఖ చేపడుతుం దని, జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికా రులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## నేడు ఢిల్లీలో కోల్ ఇండియాలో జరుగవలసిన స్టాండర్డ్ జేషన్ కమిటీ (పిఎల్ఆర్ ) సమావేశము రద్దు

మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )




బొగ్గు గని కార్మికులకు 2025 సంవత్సరానికి సంబదించిన పెర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ) బోనస్ (సింగరేణిలో దీపావళి బోనస్ అంటారు ) ను నిర్ణయించడానికి నేడు ఢిల్లీలో కోల్ ఇండియాలో కమిటీ సమావేశము అనగా స్టాండర్డ్ జేషన్ కమిటీ సమావేశము రద్దు అయింది కోల్.ఇండియా జేబీసీసీఐ–%శ×% స్టాండర్డ్ జేషన్ కమిటీ సమావేశంలో ఐఎన్టియుసిని కూడా చేర్చాలని ఆదేశించిన సింగిల్ బెంచ్ ఆదేశాన్ని కలకత్తా హైకోర్టు డబుల్ బెంచ్ సమర్థించింది. కోల్ ఇండియా యాజమాన్యం , ఐఎన్ టియూసి లోని వర్గం ఐఎంటియూసి తో అనుబంధంగా ఉన్న నేషనల్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ను ప్రామాణీకరణ కమిటీ సమావేశంలో చేర్చడాన్ని సవాలు చేస్తూ డబుల్ బెంచ్లో పిటిషన్ దాఖలు చేశాయి. సింగిల్ బెంచ్ ఆదేశాన్ని సమర్థిస్తూ, బొగ్గు కార్మికుల బోనస్ సమస్యకు సంబంధించి సెప్టెంబర్ 22న సోమవారం న్యూఢిల్లీలో జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేయాలని డబుల్ బెంచ్ ఆదేశించింది.దాంతో ఈ సమావేశం వాయిదా పడిందని చెప్పవచ్చు .నేడు దీపావళి బోనస్ కూడా ఎంత మేరకు చెల్లింపు అనేది నిర్ణయం వస్తుందని కోల్ ఇండియా పరిధిలోని కార్మికులతో పాటు సింగరేణి కార్మికులు ఎదురు చూసారు .

## అంగన్వాడి పోస్ట్ భర్తీ చేయాలని గ్రామస్థులతో కలిసి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతి

**గిరిజన సంఘం తెలం గాణ ఆదివాసి జిల్లా అధ్యక్షులురాలు కోరెంగా మాలాశ్రీ**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండ లం చోర్పల్లి గ్రామంలో అంగన్వాడి పోస్ట్ భర్తీ చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం సమ ర్పించిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కోరెంగా మాలశ్రీ అట్టి సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కొరెంగా మాల శ్రీ మాట్లాడుతూ గ్రామంలో అర్హత కలిగిన అభ్యర్థులు ఉన్నప్పటికీ అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయకపోవడం ఫలితంగా ఇన్చార్జిలతో నడపడం తో వాళ్లు రెండు సెంటర్లను నడపలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి స్థానిక అభ్యర్థుల తో అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు.కనక మారు. కనక సంతోష్.ఉయిక సుంగు,ఆత్రం హనుమంత్, మాడవి రాజు, కొట్నాక గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలు గడుస్తు న్నా యూరియా అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం





బెజ్జూర్ ప్రధాన రహదా రి దిగ్బంధం ట్రాఫిక్ కు అంతరాయం చేసి రోడ్డు పై యూరియా కోసం రైతులు ధర్నా

సమాచారం తెలుసుకు న్న ఎస్ఐ సర్తాజ్ పాషా ఘటన స్థలానికి చేరుకొ ని వ్యవసాయ అధికారి నాగరాజు సమాచారం తెలపడంతో

ధర్నా నిర్వహిస్తున్న రైతుల దగ్గరికి అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు చేరు కొని రైతులకు యూరి యా కూపన్లు అందించ డంతో శాంతించిన రైతులు

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 22,, ప్రజా జ్యోతి న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలంలోని రైతులు యూరియా కోసం మండ. లం కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రధాన రహదా రని స్తంభింపజేసి ధర్నా కూర్చోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడం వల్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. రైతులకు మూడు నెలలు గడుస్తున్నా యూరియా అందించడంలో మండల అధికారులు విఫలమ య్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నెల రోజులుగా యూరియా కావాలంటూ కార్యాలయా0 చుట్టూ వ్యవసాయ పనులు వదులుకోని తిరుగుతున్న అధికారులు పట్టించుకో వడం లేదన్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.సమాచా రం అందుకున్న ఎస్ఐ సర్తాజ్ పాషా సంఘటన స్థలానికి చేరుకొని వ్యవ సాయ మండల అధికారి నాగరాజుకు రైతుల ధర్నా విషయం తెలుపగా ధర్నా చేస్తున్న ప్రధాన రహదారి స్థలానికి వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు రైతుల తో మాట్లాడి యూరియా కూపన్లను అందించి అం దుకు శాంతించి ధర్నా విరమించారు.అనంతరం ఏవో నాగరాజు మాట్లాడు తూ బెజ్జూర్ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ధర్నా నిర్వహించిన రైతులతో పాటు మండలానికి చెందిన రైతులందరికీ యూరియా కూపన్ అందించినట్లు ఏవో బానోత్ నాగరాజు తెలిపారు. రైతులకు సరిపడా యూరియా ఉందని అధైర్యపడవద్దని అన్నారు. ఎస్సై సర్తాజ్ భాషా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ!ధర్నాలు నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించ వద్దని బెజ్జూర్ ఎస్సై సర్తాజ్ పాషా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ(గ్రిడ్)కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

**లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**వాంకిడి,సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి )**
మిషన్ భగీరథ (గ్రిడ్) పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ (గ్రిడ్) పథకంలో సుమారుగా గత దశాబ్ది కాలం నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబ పోషణ కష్టమైనప్పటికీ పేద, బడుగు బలహీన వర్గాలకు త్రాగునీరు అందించడంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు. కానీ వీరికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వీరంతా శ్రమదోపికి గురవుతున్నారు. కనీస వేతనం లేక ఈపీఎఫ్. ఈఎస్ఐ పూర్తి వివరాలు అలాగే బోనస్ తదితర సమస్యలను పరిష్కరించే లేకపోవడంతో వీరంతా శ్రమదోపిడికి గురవుతున్నారు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు.మీరు వీరి సమస్యలను



వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వీరంతా రోడ్డు మీద పడే అవకాశం ఉంది.
కావున ఈ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుచున్నాము
డిమాండ్లు
1. పెండింగ్ లో ఉన్న 6 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి
2. ఈపీఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలను కార్మికులకు తెలియజేయాలి
3. ప్రతి కార్మికునికి బోనస్ చట్టం ప్రకారం బోనస్ వెంటనే చెల్లించాలి



4. కార్మికులందరికీ పెట్రోల్ అలవెన్స్ మొబైల్ చార్జీ కంపెనీ భరించాలి
5. కనీస వేతనం 26,000 ఇవ్వాలి.
6. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి
7. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి,గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చేల్లించాలి.
8. ప్రతినెలా ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలి
9. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి
10. జాతీయ పండగ సెలవులు మంజూరు చేయాలి

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు బాలేష్,పురుషోత్తం, భగవత్,రవీందర్,గౌతమ్, వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీఎస్పీ నలినికి కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పించాలి

**ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ తక్షణమే అందజేసేందుకు చర్యలు తీసుకోవాలి**

**మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి**

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా తన డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన నలిని ప్రస్తుతంతీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఉద్యోగ విరమణ అనంతరం అందించే బెనిఫిట్స్ కల్పించేందుకు సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేయడంతోపాటు, మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాల్లో వివక్షకు గురి అవుతున్నారని,తమ ఉద్యోగాలు తమకే కావాలని, వెనకబడిన ప్రాంతంగా పెద్ద మనుషుల ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రాంతానికి నిధులకేటాయింపుల్లో వివక్ష చూపుతున్నారని, తెలంగాణ ప్రాంతంలో గోదావరి నది పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న ఆ మేరకు నీళ్ల కేటాయింపులో ఆంధ్ర ప్రాంత పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నీళ్లు, నిధులు, నియామకాల్లోతమకు న్యాయమైన వాటా దక్కుతుందని, స్వరాష్ట్ర సాధన కోసం ఊరూ, వాడా, పల్లె కదిలాయి. తెలంగాణ రాష్ట్ర మలిదశఉద్యమానికి తనవంతుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిననలిని గ్రూప్-1



క్యాటగిరి డీఎస్పీ తన ఉద్యోగానికి రాజీనామా చేసి, రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిదని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమ కాలంలో ఉద్యోగం కోల్పోయిన వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేఅవకాశం ఉన్నప్పటికి అప్పటి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతోపాటు కనీసంసబ్ స్టెన్స్ అలవెన్స్ సైతంచెల్లించేందుకు చొరవ చూపకపోవటంతో డీఎస్పీ నలిని నిరాశ, నిస్పృహకులోనై, ఆధ్యాత్మిక జీవనం వైపు అడుగులు వేసి,శాంతియుత జీవనం కోసం ఆధ్యాత్మిక బోధన చేస్తున్న తరుణంలో ఇటీవల రోమైటెడ్ ఆర్థరైటిస్,ఇతర తీవ్ర అనారోగ్యసమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, మెరుగైన వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుండటం బాధాకరం అని, గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల త్యాగాలను కనీసం గుర్తించకపోవడంతోపాటు, వారివిన్నపాలను సైతం పరిగణలోకి తీసుకోలేదనికాంగ్రెస్ పార్టీతో తమ ఆకాంక్షలు నెరవేరుతాయనే భావనతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టగా, ఆ మేరకు ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందుతోందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి, వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతున్న నేపథ్యంలో తన డీఎస్పీ ఉద్యోగానికిరాజీనామా చేసి, తెలంగాణ కోసం ఉద్యమించి, అనంతరం కాలంలో ఆధ్యాత్మిక బాటలో పయనిస్తూ, సమాజ హితమే ధ్యేయంగాజీవనం సాగిస్తున్న నలిని తనకురిటైర్మెంట్ బెనిఫిట్స్ సుమారు రూ.2 కోట్లు అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికివిన్నవించుకున్నప్పటికీ, సంబంధిత శాఖ నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ప్రస్తుతంరోమైటెడ్ ఆర్థరైటిస్,ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నలిని ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలోకార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య చికిత్స కోసం ఎదురుచూస్తోందని,ఈ పరిస్థితులలో ప్రస్తుతం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు కార్పొరేట్ స్థాయిలో అందించే ఉచితవైద్య సౌకర్యాలు నలినికి అందించడంతోపాటు, ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు అందించే బెనిఫిట్స్ తక్షణమేఅందజేసేందుకు సంబంధిత శాఖకు తగు ఆదేశాలు జారీ చేసి, అండగా నిలిచేందుకు చొరవ చూపాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ ద్వారా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

## ఉమ్మడి గ్రామపంచాయతీ ఖిరిడీ కామాటి సేవలు గుర్తించి ఆదుకోవాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**



ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడీ ఉమ్మడి గ్రామపంచాయతీ ఆనాటి కామాటి సేవలు గుర్తించి ప్రభుత్వం, గ్రామపంచాయతీ అధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మండలంలోని ఖిరిడీ ఉమ్మడి గ్రామపంచాయతీ అప్పటి కామాటి ఇగురపు పోశం అస్తమయం అయిన విషయం విదితమే.ఆయన ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఖిరిడీ గ్రామపంచాయతీలో కామాటిగా పనులు చేశారు. కటిక నిరుపులేదరికంలో జీవితాన్ని గడిపారు. అదే నివాస కటిక వనపు నివాస లోనే ఆయన కను మూశారు. ఇది గమనించిన జిల్లా మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, మండల వైస్ ఎంపిపి రాజ్ కుమార్ చలించి పోయారు. తక్షణమే వారు బాధిత కుటుంబానికి కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. అస్తమించిన కామాటి పోశం 90కి పైగా వయసు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే తాను మాంచనా పడే వరకు కామాటిగా పనులు చేశారని ఆనాటి ప్రజలు తెలిపారు.కామాటి పోశం అస్తమించిన విషయం తెలుసుకున్న కారొబారి సైతం కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి ఇచ్చారు.కాగ గ్రామపంచాయతీ అధికారులు ఆయనను కనిసపు చుట్టపు చూపుగా కూడా తిరిగి చూడక పోవడంతో కామాటి ఆత్మ ఎంత కొట్టుకొందో అధికారులకు అనుసంధానం ఉంటూ రోతపు చెత్తాచెదారం పనులు శుద్ధి చేసిన నన్ను కనీసం వారు నన్ను చివరి చూపుగా రాలేదే అనేది ఆయన ఆత్మ ఎంతలా కొట్టుకుందో ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం, గ్రామపంచాయతీ అధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటుంది.

## మళ్లీ యూరియా కోసం రైతుల లొల్లి ప్రధాన రహదారి పై రైతుల ధర్నా




**కడెం,సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
కడెం మండల కేంద్రంలో యూ రియా కోసం రైతులు మళ్ళీ రోడ్డెక్కారు. ఒక వైపు కావల సిన యూరియా ఇవ్వాలని, మరో వైపు యూరియా కోసం పీఏసీఎస్ కార్యాలయానికి వెళ్లిన ఓ రైతును పిఏసిఎస్ సీఈవో రాజేందర్ తోసివేశాడ ని ఆరోపిస్తూ కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు ధర్నాకు దిగారు. తమ కు సరిపడా యూరియా సరఫ రా చేయాలేక యూరియా కో సం కార్యాలయానికి వెళ్లిన రై తును తోసేసిన అధికారిపై చ ర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల ఆం దోళనతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైతులపై భౌతిక దా డులకు యత్నించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. వా రికి బిఆర్ఎస్ నాయకులు మ ద్దతు తెలిపారు. ఈ ధర్నా కా ర్యక్రమంలో కడెం మండలం లోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. దీనిపై సీఈవో రా జేందర్ మాట్లాడుతూ తాను ఎ వరినీ తొసివేయలేదని లోపలి కి చొచ్చుకొని వస్తున్న వారిని కొంచం లైన్ గా రమ్మని అలా మామూలుగా చేతు మీదవేసి లైన్ లో రమ్మని తెలిపాననివ్య క్తికంగా తనపై ఆరోపణలు చే స్తున్నారని అన్నారు.

## మంగళవారం నుంచి తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్

**హైదరాబాద్ :** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నుండి 26 వ తేదీ వరకు తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ జరగనుంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ లో ఎన్ఎస్ఎల్ లక్సీ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ ట్రోఫీని హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి వి కె రాజు ,ఖఉఎ అఇూ అమన్దీప్ జోహ్లో క్రీడాకారులతో కలిసి లాంచ్ చేశారు . ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన గోల్ఫ్ క్రీడాకారులకు కోటి రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు అమన్ దీప్ తెలిపారు .ఈ టోర్నమెంట్ లో ఒలంపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారులతో పాటు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .

## 100 కోట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్

**రంగా రెడ్డి :** అబ్దుల్లాపూర్ మెట్టు లో 100 కోట్ల విలువైన లక్ష గజాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బ్యాంకు ఉద్యోగి సహా పలువురి పేర్ల పై అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమయాచారం. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ ద్వారా అబ్దుల్లాపూర్ మెట్టు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. బాటసింగారం రెవెన్యూ పరిధి 376 లో 223 ఎకరాల్లో శ్రీమిత్ర డెవలపర్స్ భారీ వెంచర్ నిర్మాణం జరిగింది. శ్రీమిత్ర డెవలపర్స్ ప్రజా ప్రయోజనార్ధం వదిలివేసిన లక్ష గజాల భూమిని స్థానిక లీడర్లు మింగేసారు. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ తో శ్రీమిత్ర డెవలపర్స్ డైరెక్టర్ దశరథ రామయ్య ద్వారా రిజిస్ట్రేషన్ జరిగింది. నకి ఆర్డీవో ప్రొసీడింగ్ అని అబ్దుల్లాపూర్ మెట్టు రెవెన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. శ్రీమిత్ర డెవలపర్స్ డైరెక్టర్ దశరథ రామయ్య పైన కేసు నమోదు అయింది. అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,బ్యాంకు ఉద్యోగిలను గుర్తించారు.

## యాదగిరిగుట్ట 34 రోజుల హుండీ ఆదాయం రూ. 2 కోట్ల 83 వేలు

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు .ఆలయ ఈవో వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం...34 రోజుల హుండీ మొత్తం నగదు రూపేణా ? 2,00,83,825-00(రెండు కోట్ల ఎనభై మూడు వేల ఎనిమిది వందల ఇరువై ఐదు రూపాయలు ) వచ్చింది.మిశ్రమ బంగారం: 65-500 గ్రాములు, మిశ్రమ వెండి: 2 కిలోలు 800 గ్రాములు వచ్చినట్లు వివరించారు.విదేశీ కరెన్సీ విరాళం అమెరికా ? 540 డాలర్లు, ఇంగ్లాండ్ ?95 పౌండ్లు, నేపాల్ ? 10 రూపాయలు, సౌదీ అరేబియా ? 6 రియాల్, ఒమన్ ? 401 రియాల్, మలేసియా ? 40 రింగ్గిట్స్,యూరో ? 5 యూరోలు,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ - 155,కెనడా ? 70 డాలర్, ఇరాక్ - 250 దినార్ లు మొక్కు భక్తుల ద్వారా వచ్చినట్లు వివరించారు.